క్లుప్తంగా

నేడు మండలాల్లో మంత్రి కాకాణి పర్యటన

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మండలంలోని కాకుటూరు గ్రామంలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు గ్రామానికి చేరుకుని కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. 12.44 గంటలకు కనుపూరులో కలంకారి యూనిట్‌ను ప్రారంభిస్తారని తెలియజేశారు.

• **తోటపల్లిగూడూరు :** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడి ఆదివారం మండలంలో పర్యటిస్తున్నట్లు ఎంపీడీఓ హేమలత తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ మండపం పంచాయతీలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ను మంత్రి కాకాణి ప్రారంభిస్తారన్నారు.

121 మందికి వైద్య పరీక్షలు



ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు తెలియజేశారు. అపోలో ఆస్పత్రి వైద్యులు గాయత్రి, భావన తదితరులు 121 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్‌రంజన్, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

పోస్టర్ల ఆవిష్కరణ



కొడవలూరు : మండలంలోని పద్మనాభసత్రంలో ఈనెల 6న నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి పోస్టర్‌లను స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం మణికందరాచారి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం పోస్టర్‌లను గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరకంబాక కృష్ణ, దాసరి వెంకటేశ్వర్లు, డి.కుమార్, ఉపాధ్యాయులు మాల్యాద్రి, పద్మజ, కామాక్షి, ఉత్సవ నిర్వాహకులు సుందర్‌రాజా, వెంకట్, ఏడుకొండలు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నంలో ఉన్న చాముండేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో హుండీ కానుకల లెక్కింపు శనివారం జరిగింది. 85 రోజులకు గానూ రూ.6,09,079లు రాగా, అన్నప్రసాదానికి రూ.16,140లు భక్తులు సమర్పించినట్లు ఈఓ శాంతయ్య తెలిపారు. పర్యవేక్షణాధికారి కె.సుధీర్, కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర 'వైఎస్సార్'

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని శనివారం వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాజన్న సేవలను గుర్తుచేసుకున్నారు.

• దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి



కొడవలూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చలపతిరావు



వెంకటాచలం : మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్ల పంపిణీ



బుచ్చిరెడ్డిపాళెం : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

కొడవలూరు: ప్రజల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని గండవరంలో వైఎస్సార్ విగ్రహానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలతో ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సాధించారని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీ పెనాక శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేతలు అడపాల మోహనకృష్ణ, రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, ఇసనాక సునీల్‌రెడ్డి, మారంరెడ్డి రంగారెడ్డి, నల్లావుల శ్రీనివాసులు, దేవనబోయిన శివకుమార్, ముజీర్, ఎం.మల్లికార్జున, జి.మస్తానయ్య, వి.వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

➡ **ఇందుకూరుపేట :** మండలంలోని ఆరో మైలు కూడలిలో ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిడిముసలి పీఏసీఎస్ అధ్యక్షుడు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేతలు గూడూరు ప్రభాకర్‌రెడ్డి, మేనాటి ప్రసాద్, భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.



మనుబోలు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



తోటపల్లిగూడూరు మండల కార్యాలయం ఎదుట..

➡ ఇందుకూరుపేట, కొరుటూరులో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో గురజాల బుజ్జిబాబు, భాను చంద్రశేఖర్, వాసు, షేక్ షబ్బీర్, పామంజి శ్రీనివాసులు పాల్గొన్నారు.

➡ **బుచ్చిరెడ్డిపాళెం :** పట్టణంలోని బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి అనే పదాలకు నిర్వచనం వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, టంగుటూరు మల్లికార్జున్‌రెడ్డి, మోర్ల మురళి, విల్సన్ చాందిని, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు అనంతమ్మ, షకీలాబేగం, చీరల ప్రసాద్, రహమత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

➡ **కోవూరు(విడవలూరు) :** విడవలూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ ప్రవీన్ పాల్గొన్నారు.

మరువలేని మహానేత వైఎస్సార్

పొదలకూరు : మరువలేని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. పట్టణంలోని పంచాయతీ బస్టాండ్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి వైఎస్సార్ సేవలను కొనియాడారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, పార్టీ నేతలు బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, వళ్లూరు గోపాల్‌రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, సోమా భాస్కర్, అంజాద్, ఎం.సతీష్‌రెడ్డి, ఎం.శివశంకర్, భారతమ్మ, వేణుగోపాల్‌రెడ్డి, మూర్తిరెడ్డి, హేమంత్ పాల్గొన్నారు.

➡ మండలంలోని తాటిపర్తిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు పామూరు లచ్చారెడ్డి, పామూరు నారాయణరెడ్డి, నీలం హనుమారెడ్డి, పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు.

వెంకటాచలం : మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ హయాంలో సమాజంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, ఆ తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక మళ్లీ పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. పార్టీ నేతలు నరేష్‌నాయుడు, కడివేటి శివ, ఉప్పు అశోక్, హరిబాబు, గుంజి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ రాజన్న పాలన

ముత్తుకూరు : 2024లో కూడా రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ రాజన్న పాలన వస్తుందని వైఎస్సార్‌సీపీ శ్రేణులు అన్నారు. ముత్తుకూరులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు నివాళులర్పించారు. ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు నవీద్ బాషా, వెంకటేశ్వర్లు, ముత్యంగౌడ్, సూరి, మస్తాన్ పాల్గొన్నారు.

➡ మామిడిపూడిలో వైఎస్సార్ విగ్రహానికి, చిత్రపటానికి పార్టీ నేతలు ఘన నివాళులర్పించారు. రాజారామరెడ్డి, గౌస్‌బాషా పాల్గొన్నారు.

➡ దొరువులపాళెంలో వైఎస్సార్ విగ్రహానికి మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి నివాళులర్పించారు. వైఎస్సార్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. గోపాలరెడ్డి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జనం గుండెల్లో చెరగని సంతకం

మనుబోలు : దివంగత వైఎస్సార్ తన జనరంజక పాలనతో జనం గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ నేత కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మనుబోలు మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోసం వైఎస్సార్ ఒక అడుగు ముందుకేస్తే ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకేసి జన రంజక పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు చిట్టమూరు అజయ్‌రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఎంపీబీరెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, కేవీఆర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, గిద్దంటి రమణయ్య, చల్లా నవకోటి, గిరి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు

తోటపల్లిగూడూరు : దివంగత వైఎస్సార్ ఆదర్శప్రాయులని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ పేర్కొన్నారు. మండల కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలు సాధించారన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, మండల ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులునాయుడు, నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, మండల సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, ఎంపీటీసీ సభ్యుడు రాయపు శీనయ్య, పార్టీ నేతలు కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం, ముసలి పరంధామయ్య, ఎంబేటి సంధ్యారాణి, నవీన్, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



విడవలూరు మండల కేంద్రంలో..



పొదలకూరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



పొదలకూరు : తాటిపర్తిలో..



మనుబోలు: అంబేద్కర్ నగర్‌లో..



వెంకటాచలంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటశేషయ్య



ఇందుకూరుపేట : ఆరో మైలు కూడలిలో..



ముత్తుకూరులో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



ముత్తుకూరు : మామిడిపూడిలో..



ముత్తుకూరు : దొరువులపాలెంలో..

రాజన్న ఆశయాలు వైఎస్ జగన్‌తో సాకారం



ప్రత్యేకావసరాల చిన్నారికి పింఛన్ నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

• ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్తగా 2,197 పింఛన్లు మంజూరైందన్నారు. వీటిని పంపిణీ చేసే సమయంలో పింఛన్‌దారుల కళ్లల్లో ఆనందబాష్పాలు చూస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎవరైనా చనిపోతే తప్ప కొత్త పింఛన్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరవుతోందని వివరించారు. అంతేకాకుండా గ్రామ వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పింఛన్ నగదును అందజేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో కొత్త పింఛన్‌దారులకు రూ.60.14 లక్షలు ఇస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాబోయే జనవరి నుంచి లబ్ధిదారులకు రూ.3 వేల పింఛన్ అందుతుందన్నారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఏఎమ్‌సీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీఓ శ్రీహరి, మండల ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, కిశోర్‌సింగ్, పలు గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, లక్ష్మీనారాయణ, అన్నిగ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయంలో వార్షిక వేడుక

ఇందుకూరుపేట: మండలంలోని మైపాడులో కొలువైన పోతురాజు స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. నెల్లూరుకు చెందిన అయ్యప్పస్వామి అర్చక బృందం ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పుష్పాలతో అలంకరించారు. అనంతరం కుంభాభిషేకం జరిపించారు. అనంరతం అన్నప్రసాద వితరణ గావించారు.

ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట

ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత చోళనారాయణ స్వామి ఆలయంలో నూతన ఉత్సవ విగ్రహ ప్రతిష్ట శనివారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

• జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దయాకర్

పొదలకూరు: ప్రైవేట్ ఆస్పత్రుల్లోని స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పీసీపీ అండ్ డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దయాకర్ హెచ్చరించారు. పొదలకూరు పట్టణంలో పలు స్కానింగ్ సెంటర్లను శనివారం జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డెమో కనకరత్నంలతో కలసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గర్భిణికి స్కానింగ్ తీసిన వెంటనే ఫారం-ఎఫ్‌ను ఆన్‌లైన్లో అందజేయాల్సిందిగా సూచించారు. వాటిని అందజేయని స్కానింగ్ సెంటర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

కోవూరు : గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ అన్నారు. పౌష్టికాహారం వల్ల కలిగే ఉపయోగాలపై కోవూరు ఎన్ఎస్సార్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోషక మాసోత్సవాలు జరుగుతాయన్నారు. ఇందులో గర్భిణులు, బాలింతలకు అనేక విషయాలను తెలియజేస్తారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కోవూరు : పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న పీడీ హేనాసుజన్



మనుబోలు : మహిళలకు సీమంతం జరిపిస్తున్న అంగన్‌వాడీలు

సద్వినియోగం చేసుకోవాలి

ఇందుకూరుపేట : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగదేవిపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ కోరారు. డెవిస్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శనివారం ఆమె పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.శైలజ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, ఉమ పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

కొడవలూరు: గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఏసీడీపీఓ టి.అరుణ సూచించారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని రామన్నపాళెం పాతూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాల్షియం, ఐరన్ ఎక్కువగా లభించే మునగాకు, కరివేపాకు, బెల్లం, చిక్కీలు, నువ్వులు తదితరాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చన్నారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనమ్మ, సూపర్‌వైజర్ ఎస్.నిర్మల, మహిళా పోలీసు జి.ప్రభావతి, ఏఎన్ఎం శ్రావణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజన, పావని, రోజా పాల్గొన్నారు.

తాటాకులదిన్నెలో..

మండలంలోని తాటాకుల దిన్నెలో పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలుండే ఆహారంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మారంరెడ్డి రంగారెడ్డి, సూపర్‌వైజర్ ఎస్.నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలు పట్టించాలి

బుచ్చిరెడ్డిపాళెం : శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని పెద్దూరు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని, పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని సూచించారు. అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు, పసుపు పచ్చని కూరగాయలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

మనుబోలు : రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ గుండాల వజ్రమ్మ అన్నారు. మనుబోలు చంద్రమౌళినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా సీడీపీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార ఆవశ్యకతపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 14 మంది గర్భిణులకు సీమంతం జరిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేస్తోందన్నారు. సీడీపీఓ విజయలక్ష్మి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం ఎలా తయారు చేయాలో వివరించారు. ఆకుకూరలు, తాజా పండ్లు, గుడ్లు, పాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అనితమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నేత అజయ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ పాల్గొన్నారు.

పోషకాహార పదార్థాలపై అవగాహన

వెంకటాచలం : పోషకాహార పదార్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.పద్మజ పేర్కొన్నారు. మండలంలోని సర్వేపల్లి గ్రామంలో పోషణ్ మహా వారోత్సవాల్లో భాగంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకత, రక్తహీనత గురించి వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తయారు చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. ఏఎన్ఎం స్వరూపరాణి, సిబ్బంది ఉమ, శైలజ పాల్గొన్నారు.



ఇందుకూరుపేటలో పౌష్టికాహారం పంపిణీ

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం

తోటపల్లిగూడూరు : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఐసీడీఎస్ పేడూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు జానావారిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నచెరుకూరు, నరుకూరు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ మహా మాసోత్సవాల కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అనూరాధ, మస్తానమ్మ, కవిత పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం: పెద్దూరు అంగన్‌వాడీ కేంద్రంలో..



తోటపల్లిగూడూరు : నరుకూరు జానావారిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో..



వెంకటాచలం : సర్వేపల్లిలో..



కొడవలూరు: పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్న ఏసీడీపీఓ అరుణ